

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 29 మే 2025

పేజీలు 11


## తెలుగు వారికి ఆదర్శప్రాయుడు

# నందమూరి తారక రామారావు

**తెలుగు జాతి ఖ్యాతిని ఇనుమడింప చేసిన మహానీయుడు ఎన్టీఆర్**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
తెలుగు వారికి ఆదర్శప్రాయుడు నందమూరి తారక రామారావు అని తెలుగు జాతి ఖ్యాతిని ఇనుమడింప చేసిన మహానీయుడు ఎన్టీఆర్ అని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లో గల సమావేశం మందిరంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకల సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా తిరుపతి పట్టణం టౌన్ క్లబ్ సమీపంలో గల తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 8లో



## అంతా మా ఇష్టం...

# మమ్మల్ని అడిగేదెవరు..?

**ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్... పట్టించుకోని అధికారులు**




**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**
సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఆర్డీఓ కార్యాలయం సమీపంలో ఇష్టానుసారంగా ప్రవేటు బస్సుల పార్కింగ్‌కి అడ్డూ ఆదుపు లేకుండా అంతా మా ఇష్టం. మమ్మలను అడిగేదే వరన్న చందంగా ప్రవేటు వాహన దారుల తీరు ఇలా ఉంది. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మరళికృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మనాయుడు, ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా పట్టణ ప్రాంతంలో పలు చోట్ల పోలీస్ హెచ్చరిక బోర్డులు పెట్టిన సంగతి తెలిసిందే. కానీ ప్రవేట్ బస్సుల యజమానులు మాత్రం అధికారుల ఆదేశాలు మాకు వర్తించవు అన్న రీతిలో వ్యవహారిస్తున్నారు. దీంతో వాహనదారులు. పాదచారలు పలు అవస్థలు పడుతున్నారు. సూళ్లూరుపేట. నియోజక వర్గంలో పరిశ్రమలు ఉండడంతో పలు కంపెనీలకు సంబంధించిన బస్సులు వందల సంఖ్యలో రావడంతో సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ప్రవేట్ ఉద్యోగస్తులకు అంటూ ఒక స్టాపింగ్ అంటూ లేదు ఎక్కడ పడితే అక్కడ ఆపి ఉద్యోగస్తులను ఎక్కించుకోవడం, దించడం వలన పలు ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని పోలీస్ అధికారులు ప్రవేటు బస్సుల యాజమాన్యంతో చర్చలు జరిపి కంపినీ బస్సులకు సంబంధంచి నియమనిబందనలు పాటించాలని హెచ్చరించారు. అయినా డోంట్ కేర్ అంటూ ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగానే పార్కింగ్ చేయడం పై పట్టణ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. ప్రవేటు బస్సులు, లారీలను ఇష్టాను సారంగా పార్క్

మిగతా 2లో

## బర్డ్ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా : డాక్టర్ జగదీష్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ యాజమాన్యం ఆకాంక్షలకు అనుగుణంగా బర్డ్ ఆసుపత్రి పురోభివృద్ధికి కృషి చేస్తానని నూతన సంచాలకులు డాక్టర్ గుడారు జగదీష్ చెప్పారు. సుదీర్ఘ కాలంగా బర్డ్ ఆసుపత్రికి పూర్తిస్థాయి డైరెక్టర్ లేకపోవడంతో వైద్యసేవలు కుంటుపడ్డాయి. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బర్డ్ సంచాలకులుగా డాక్టర్ గుడారు జగదీష్ ను నియమించింది. ఆ మేరకు టీటీడీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం ఉదయం ఆయన సిమ్స్‌సర్కిల్లోని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బర్డ్‌ఆసుపత్రికి చేరుకుని నూతన సంచాలకులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగా బర్డ్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా సేవలను విస్తరిస్తామని డాక్టర్ జగదీష్ ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని పలువురు ప్రముఖులు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది డాక్టర్ జగదీష్‌ని కలిసి తమ అభినందనలు తెలియజేశారు.



# తిరుపతి నగరపాలక సంస్థ పనితీరు భేష్



**యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టండి**

**మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పని తీరు భేషుగ్గా ఉందని, యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి సంస్థ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం తిరుపతి నగరపాలక సంస్థ

మిగతా 2లో

# ఎన్టీఆర్‌ని ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**
డాక్టర్ నందమూరి తారక రామారావుని ప్రతి ఒక్కరు ఆదర్శం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకల సందర్భంగా డీఆర్ఓ మోహన్ కుమార్‌తో కలసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేశారని తెలిపారు. ఎన్టీఆర్ రైతు కుటుంబంలో 1923 మే 28న జన్మించి అంచెల అంచెలగా ఎదిగిన వ్యక్తి రామారావుని

మిగతా 2లో



## అంతా మా ఇష్టం.. మమ్మలను అడిగేదెవరు..?

(మొదటిపేజీ తరువాయి)

చేస్తే వెయ్యి రూ. అపరా ద రుసుం చెల్లించే విధంగా హెచ్చరికలు చేసి నష్టపటికి వాహనదారుల తీరు మాత్రం మారడం లేదు. ఇకనైనా పోలీస్ అధికారులు చొరవ తీసుకుని ప్రైవేట్ బస్సుల యజమానులు, డ్రైవర్లు పై చర్యలు తీసుకుని ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు లేకుండ చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలిని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఎన్టీఆర్‌ని ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

సినిమా రంగంలోనూ రాజకీయంలో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి రామారావు ని, ప్రతి ఒక్కరూ రామారావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పని చేయాలన్నారు. తెలుగు ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి రామారావుని, రామారావు ముఖ్య మంత్రి అయిన తర్వాత పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ఆములు పరచడంతో పాటుగా రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం పెట్టిన పేదల ఆకలి తీర్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సాంబశివ రెడ్డి, డిఆర్డీఏ పీడీ శ్రీదేవి, ఉద్యాన శాఖ డీడీ మధుసూదన్ రెడ్డి,జిల్లా పర్యాటక శాఖ అధికారిణి గౌరి, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళలు, యువత ఆర్థికాభివృద్ధికి కృషి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రామీణ మహిళలు యువత ఆర్థి స్వావలంభన సాధించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్ పేర్కన్నారు. బుధవారం ఉదయం అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అదానీ ఫౌండేషన్ మకారంతో రైతులు మహిళలు యువతకు గుమ్మళ్లదిబ్బ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు కంపెనీ కెఎఫ్‌పిసిఎల్ (కృష్ణపట్నం ఫార్మర్



ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్), మహిళా కంపెనీ ఎన్ఐపిఎల్ (న్యూట్రిక్రాఫ్ట్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్) ప్యాకేజ్ వేరుశనగలను రిటైల్ మార్కెటింగ్‌పై శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఐపిఎల్, కెఎఫ్‌పిసిఎల్ మధ్య వ్యూహాత్మక వ్యాపార అభివృద్ధి భాగస్వామ్యంలో భాగంగా ప్రతి నెలా 10000 కిలోల వేరుశనగలను ఎన్ఐపిఎల్‌కు సరఫరా చేస్తుంది ఎన్ఐపిఎల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ మార్కెట్లలో రిటైల్ అమ్మకాల కోసం వేరుశనగలను 500 గ్రాములు, 1కిలో ప్యాకెట్లలో ప్రాసెస్ చేసి ప్యాక్ చేస్తుంది. ఎన్ఐపిఎల్ డైరెక్టర్ కె.కోటేశ్వరమ్మ మాట్లాడుతూ ఎన్ఐపిఎల్ వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత వ్యాపారాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఎన్ఐపిఎల్‌తో గ్రామీణ మహిళలు యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. జీవనోపాధిని పెంచే లక్ష్యంలో, మహిళా కంపెనీ అయిన ఎన్ఐపిఎల్ సంస్థాగత కార్యకలాపాల శిక్షణ, వ్యాపార అభివృద్ధి శిక్షణ కోసం అదానీ ఫౌండేషన్ నుండి మద్దతు పొందుతున్నట్లు తెలిపారు. ఎకెపిఎల్ సిఇఓ జగదీష్ పటేల్ మాట్లాడుతూ వ్యాపార నాయకత్వంలో అనుసరించబడుతున్న మహిళా, రైతు సాధికారత దృక్పథంలో జరిగిందన్నారు. వ్యూహాత్మక వ్యాపార అభివృద్ధి చొరవలో భాగంగా, గుమ్మళ్లదిబ్బ గ్రామం, కృష్ణపట్నం గ్రామానికి చెందిన స్థానిక మహిళలు వేరుశనగ ప్యాకేజింగ్ పనులు, మార్కెటింగ్‌లో నిమగ్నమై, ఒక నెల వ్యవధిలో 10000 కిలోల వేరుశనగలను ప్యాకేజింగ్ చేసి అమ్మే లక్ష్యాన్ని చేరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.



## మహానాడుని విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** కడపలో గురువారం అంగరంగ వైభవంగా జరగనున్న మహానాడు 2025 కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. నాయకులు. అభిమానులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని శ్రీకాళహస్యం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## ఎయిడ్స్‌పై కళాకారులచే అవగాహన

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఐసిటిసి సెంటర్ వద్ద ఎయిడ్స్ వ్యాధిపై కళాకారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు సార్డ్స్ గూడూరు సిసిపియు ఆధ్వర్యం



లో రెడ్డప్ప జానపద కళాకారుల చేత వీధి నాటక ప్రదర్శన చేయించడం జరిగింది. ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ ఎస్కే ఇస్మాయిల్ మాట్లాడుతూ హెచ్ఐవిపై అవగాహన అవసరమని ప్రస్తుతం ఈ వ్యాధికి పూర్తి స్థాయిలో వైద్య చిక్ని అందుబాటులో ఉందన్నారు. హెచ్ఐవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కళాకారులు చాలా చక్కగా జానపద పాటల చేత వివరించారు అలాగే హెచ్ఐవి యాక్టు 2017 హెచ్ఐవి చట్టం గురించి వివరించారు హెచ్ఐవి గురించి ఎలాంటి సందేహం ఉన్న 1097 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలను అడగొచ్చని జానపద కళాకారులు వివరించారు. ఈ కార్యక్రమానికి ఐసిటిసి కౌన్సిలర్ విజయ కుమార్, ప్రకాష్ ఎస్ఎఆర్డిఎస్(సార్డ్స్) ప్రాజెక్టు మేనేజర్ జయ చంద్ర, లాబ్ టెక్నీషియన్ జయలక్ష్మీ, మాధవి సార్డ్స్ సిబ్బంది, మన సాంస్కృతి కల సమస్త కళాకారులు బృందం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## తిరుపతి నగరపాలక సంస్థ పనితీరు భేష్

(మొదటిపేజీ తరువాయి)



కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన ఆర్డీ, విశ్వనాథ్‌తో కలసి వివిధ విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధి, విభాగాలు, విధులు, తదితర విషయాలను కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో అన్ని విభాగాల పనితీరును అభినందించారు. మరింత మెరుగ్గా ఫలితాలు వచ్చేలా పనిచేయాలన్నారు. నగరంలో వందశాతం ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఇంటి వద్ద నుండి చెత్త వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. నగరంలో దోమలు పెరగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లలో మరింత వేగం పెంచాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో విద్యుత్ ఛార్జీలు తగ్గేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాల మరమ్మత్తులు, డీజిల్ వినియోగం తగ్గేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నైట్ షెల్టర్ నిర్వహణ బాగా ఉండేలా చూడాలి. టౌన్ ప్లానింగ్ విభాగం పక్కా ప్రణాళికతో పనిచేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి సారించి వేగంగా పూర్తి చేయాలన్నారు. నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చే అన్ని మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, మేనేజర్ హాసీమ్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డీఈలు, ఏసీపీలు ఉన్నారు.

## మహిళాభివృద్ధికి పునాదివేసిన మహనీయుడు ఎన్టీఆర్ :వీసీ ఉమా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించడానికి ఒక ముందు చూపుతో శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీని స్థాపించిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ అన్నారు. బుధవారం పద్మావతి మహిళా యూనివర్సిటీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విసి ఉమ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజిని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఈరోజు మహిళా యూనివర్సిటీ ఈ స్థాయిలో



ఉందంటే 43 సంవత్సరాల ముందు మహిళల కోసం ప్రత్యేకంగా యూనివర్సిటీని స్థాపించి వారి ఉన్నతకి ఎన్టీఆర్ పునాదులు వేశారని కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదువుకుని ఉత్తీర్ణత సాధించి వేలాదిమంది మహిళలు దేశ విదేశాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిర పడ్డారంటే ఆ గొప్పతనం ఎన్టీఆర్‌దన్నారు. అలాంటి మహనీయుడికి తామందరూ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్, ఇంజనీర్ శ్రీనివాస్, వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గొప్ప మహనీయుడు ఎన్టీఆర్

### మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు నందమూరి తారకరామారావు అనిపేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కొనియాడారు. నట సార్వభౌమ, ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మాజీ ఎంపీ నెలవల





సుబ్రమణ్యం విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం నాయకులతో కలిసి భారీకేక్‌ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు. నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ఆ నాడు ఢిల్లీలో తాకట్టు పెట్టే పరిస్థితి ఉంటే పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడారన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తి హక్కు కల్పించారన్నారు. పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా మహనీయుడన్నారు. చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు నెలవల రాజేష్, పసల గంగాప్రసాద్, కట్టా వెంకటరమణారెడ్డి, అవధానం సుధీర్, ఆకుల కుబేరు మణి, నసీమ్ పాల్గొన్నారు.

## రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపునీరు రోడ్లపై నిలిచిపోతున్నాయని, సజావుగా వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారంలో భాగంగా బుధవారం ఉదయం 12వ వార్డులోని ఎస్‌టీవీ నగర్, వెంకటరెడ్డి కాలనీ, గాంధీపురం, కెనడినగర్, పాత తిరుచానూరు రోడ్డులో కార్పొరేటర్ ఎస్.కె.బాబు, వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలన చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షాలకు నీరు రోడ్లపై ఆగి పోతున్నాయని పిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇంజినీరింగ్ అధికారులు ఆయా ప్రాంతాలను పరిశీలించి వర్షపునీరు నిలవకుండా సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పలు చోట్ల మరమ్మత్తులకు గురైన డ్రైనేజీ కాలువలను సరి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వెంకటేశ్వర థియేటర్ వద్ద ఏర్పాటు చేయనున్న రైల్వే బ్రిడ్జి పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని, ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయించాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఏసీపీ బాలాజీ, డీఈలు మహేష్, రాజు, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.



## బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ముస్లిం కాలనీలో కిషోర్ వికాసం వేసవి సెలవులు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహాలకు నిర్మూలనపై అంగన్వాడీ సీడీసీవో మునికుమారి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ మునికుమారి మాట్లాడుతూ బాల్య వివాహాలు సాంఘిక దురాచారమన్నారు. చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల బాలికల రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలిగించడంతో పాటు వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. అంగన్వాడి సూపర్ వైజర్, కిషోర్ బాలికలు తల్లులు పాల్గొన్నారు.



## మహానాడులో పాల్గొన్న యువ నాయకుడు సాయిమౌళి రెడ్డి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** కడపలో తెలుగుదేశంపార్టీ నిర్వహిస్తున్న రెండో రోజు మహానాడులో చిట్టమూరు మండలానికి చెందిన యువ నాయకుడు దువ్వూరు సాయిమౌళి రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సభలో ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులను కలిసి ఫోటోలు దిగారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిలతో కలసి ఉత్సాహంగా పాల్గొన్న మౌళి మహానాడు అంశాలను పంచుకున్నామన్నారు. తెలుగు దేశం పార్టీకి, యువత ఉజ్వల భవిష్యత్తుకు మంత్రి నారా లోకేష్ బాబు, ఎమ్మెల్యే సునీల్ కుమార్ నాయకత్వంలో కలిసి నడవడం అదృష్టం, శుభ పరిణామమన్నారు.




## మధుసూదన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండలం కొక్కుపాడు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యరటపల్లి మధుసూదన్‌రెడ్డి సోదరుడు యరటపల్లి నిరంజన్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందినారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మేరీగ మురళీధర్ బుధవారం కొక్కపాడులోని మధుసూదన్ రెడ్డి నివాసానికి విచ్చేసి వారిని పరామర్శించడం జరిగింది. ఆయన వెంట సిద్దవరం సొసైటీ మాజీ అధ్యక్షులు కర్లపూడి సర్పంచ్ సన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి, పాపారెడ్డి శశిరెడ్డి, సునీల్ రెడ్డి ఉన్నారు.



## సాయి విద్యానికేతన్‌పై దుష్ప్రచారానికి అడ్డుకట్ట

**గూడూరు, మేజర్‌న్యూస్:** సాయి విద్యానికేతన్ జూనియర్ కళాశాలపై సాగుతున్న దుష్ప్రచారంలో ఎటువంటి నిజంలేదని హైకోర్టు న్యాయవాది మతుకుమిల్లి విజయ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం సాయివిద్యానికేతన్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన హైకోర్టు న్యాయవాది, సీనియర్ లీగల్ అడ్వైజర్ మతుకుమిల్లి విజయ్ మాట్లాడుతూ కళాశాలపై కోర్టులో ఉన్న ఫిర్యాదులు తొలగిపోతాయని తెలిపారు. ప్రారంభ ఏడాదిలోనే కళాశాల నుంచి పరీక్షలు వ్రాసిన 86మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో డివిజన్లో అత్యధిక మార్కులు సాధించి డివిజన్‌కి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సామాజిక మద్యమాల్లో హైకోర్టులో వున్నా అంశంపై ఇష్టం వచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటివారు చట్టపరమైన చర్యలు ఎదుర్కొనవలసి వస్తుందని విజయ్ హెచ్చరించారు. సాయి విద్యానికేతన్ సంస్థల ఎదుగుదల చూసి ఓర్వలేని వారికి తమ ఫలితాలు కనువిప్పుగా కళాశాల ఛైర్మెన్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్ట్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రవితేజ, సాయి విద్యానికేతన్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, వెంకట్, అధ్యాపకులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ అభిమానికి అశ్రునివాళి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని దివిపాలెం పంచాయితీ పరిధిలోని గాంధీ నగర్‌లో మృతి చెందిన ఎన్టీఆర్ అభిమాని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆర్ధిక సాయం అందించారు. ఎన్టీరామారావు అభిమాని సానా మస్తానయ్య మంగళ వారం రాత్రి మృతి చెందినట్లు తెల్సుకున్న ఎంఎల్ఏ కుటంబ సభ్యులను నాయకులు ద్వారా పరామర్శించారు. పార్టీ కార్యకర్త కోరిక మేరకు తెలుగుదేశం పార్టీ జెండాను పార్థీవ దేహం పై కప్పి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దీవిపాలెం పంచాయితీ పార్టీ అధ్యక్షులు రావూరు సురేంద్ర, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసు పాక పెంచలయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణయ్య, గూడూరు మండలం తెలుగుయువత అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ నియోజకవర్గ యువత కార్యదర్శి అంకిరెడ్డి రమేష్ రెడ్డి, 67వ బూత్ కన్వీనర్ దానం శ్యాంబాబు . దాసరి చంద్రశేఖర్. నాగిశెట్టి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



## మహానాడులో ఎమ్మెల్యేతో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ దంపతులు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** కడపలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో బుధవారం చిట్టమూరు మాజీ జెడ్పిటిసి దంపతులు దువ్వూరు భారతమ్మ, చిట్టిరెడ్డిలు స్థానిక ఎమ్మెల్యే, అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. పసుపు జెండాలు, పచ్చని తోరణాలు, అడుగడుగునా పండగ వాతావరణం. ఉరకలెత్తే ఉత్సాహంతో స్థానిక తెదేపా శ్రేణులతో కలిసి పెద్ద పండుగ మహానాడులో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రెండో రోజు కార్యక్రమానికి హాజరవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని మాజీ జడ్పిటిసి దంపతులు మేజర్‌న్యూస్‌కి తెలిపారు. కడప గడపలో అంగరంగ వైభవంగా జరుగుతున్న తొలి మహానాడును చారిత్రక రాజకీయ పండుగగా వారు పునరుద్ఘాటించారు. పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగుజాడల్లో సాంకేతికతను స్వీకరించడంలో ముందుండే యువనేత నారా లోకేష్ కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీశక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ ఆరు శాసనాలను రచించి భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా మారారన్నారు. పార్టీ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న గూడూరు ఎమ్మెల్యే సునీల్ ఆధ్వర్యంలో అంకితభావంతో, కంకణబద్ధులై పని చేస్తామని కూడా తెలిపారు. వారితోపాటు యువనేత దువ్వూరు సాయి మౌళిరెడ్డి కూడా ఉన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 102వ జయంతిని చిట్టమూరు ప్రభుత్వ కార్యాలయాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను అధికారికంగా ప్రకటించడంతో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మనోహర్ గౌడ్, రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ నిరంజన్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజకీయ, సినీవిలాకాశంలో ధ్రువతారగా వెలుగొందిన ఎన్టీఆర్ సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త,పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అవసరాలను తీర్చడమే జీవితాశయంగా భావిం చిన ధీరోదాత్తుడని, అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చి, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తెచ్చిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని ఆయన సేవలను గూర్చి పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మారబోయిన ప్రసాద్, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్డి జనార్ధన్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## మహానాడుకు హాజరైన టీడీపీ నేతలు

**కోట, మేజర్‌న్యూస్:** కడప జిల్లా కేంద్రంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ 43వ మహానాడు కార్య క్రమానికి కోట మండల టీడీపీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డిలు గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్‌తో కలసి పాల్గొన్నారు. మంగళవారం, బుధవారం, గురువారం మూడు రోజులపాటు జరగనున్న మహానాడు కార్యక్రమానికి తిరుపతి పార్లమెంట్ మైనారిటి సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, కొత్త పాలెం టీడీపీ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి, కోట పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్.షంషుద్దీన్, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్ మహానాడులో పాల్గొన్నారు. రెండవ రోజు మే 28 టీడీపీ వ్యవస్థాపకులు, నటసామ్రాట్ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మహానాడు వేదికగా నివాళులర్పించారు. టీడీపీ సీనియర్ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి, జలీల్ అహ్మద్, టిడిపి నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నౌషాద్, తిన్నెలాపూడి టీడీపీ నాయకులు కట్టా జనార్ధన్, కోటబిట్టు-1 ఎంపీటీసీ సురేష్‌లు మహానాడులో పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆదేశాలను డీలర్లు పాటించాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** రేషన్ షాప్ డీలర్లు ప్రభుత్వ జారీ చేసిన ఆదేశాలను తప్పనిసరి పాటించాలని వాకాడు తహసీల్దార్ రామయ్య కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన డీలర్ల సమావేశంలో తహసీల్దార్ రామయ్య ప్రభుత్వ నిబంధనలను స్వయంగా చదివి వినిపించారు. సమావేశంలో డీలర్లతోపాటు ఎంఎల్ఎస్ పాయింట్ డిటి, ని ఎ స్ డి టి , రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ యుగపురుషుడు

### తెలుగు జాతికి గర్వకారణం నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజి ముఖ్యమంత్రి నట సార్వ భౌమ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసి వద్ద నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులకు పంచి పెట్టారు. అన్న కాంటీన్ నందు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పేద ప్రజలకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కూడ రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు జాతిని ప్రపంచానికి చాటిన నాయకుడు, ప్రజల గుండెల్లో నిలిచిన దేవుడు, బడుగు బలహీన వర్గాల, సంక్షేమ పథకాలు, రాజకీయ భవిష్యత్తుకు కృషి చేసిన పాలకుడు, ఆంధ్ర ఆడపడుచులకు అన్న, ప్రజల గుండెల్లో కొలువైన మహా నాయకుడు మాజి ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు అని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే రాష్ట్రం ముఖ్యమంత్రిగా గెలిచి, ఆ తర్వాత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వాటిలో పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు, గూడూరు పురపాలక సంఘ కార్యాలయంలో నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కమీషనరు, వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించినారు. సబ్‌కలెక్టర్ కార్యాయలంలో ఎఓ, సిబ్బంది పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో దివంగత ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాలకు అధికారాన్ని అందించిన పార్టీ టీడీపీ

## - కడప మహానాడులో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో ఢిల్లీ పెద్దల అవమానాలతో పుట్టిందే తెలుగుదేశం పార్టీ.. పార్టీ స్థాపించిన తరువాత పెత్తందారుల నుండి బడుగు బలహీన వర్గాలకు అధికారాన్ని అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ..సంక్షేమానికి ఒక అర్థం చూపిన పార్టీ తెలుగుదేశం పార్టీ..రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో 43 వసంతలుగా నడిపిస్తున్న పార్టీ తెలుగు దేశం పార్టీ.. గండిపేట ఒక రాజకీయ పాఠశాల, అక్కడ ఎంతోమంది నాలాంటి యువకులను నాయకులుగా తయారుచేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎంతో మంది నాయకులకు అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ..ఓవైపు రాజకీయంగా మరోవైపు అభివృద్ధి పరంగా ముందుకు వెళ్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ..ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తర్వాత ఆశయాలకు అనుగుణంగా నేటి వరకు పార్టీని దిగ్విజంగా నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు రాజకీయ విలువలతో ప్రజాస్వామ్య బద్దంగా తెలుగుదేశం పార్టీని ఈరోజు వరకు నడిపించుకుంటున్నాం ఎవరో స్థాపించిన పార్టీని లాక్కుని తల్లికి చెల్లికి పోటీ వస్తారని భయపడి శాశ్వత అధ్యక్షుడుగా పార్టీకి ప్రకటించుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ కాదు ప్రతి రెండేళ్లకు ఓసారి ప్రజాస్వామ్యబద్ధంగా కార్యకర్తలే అధినేతలని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ.. రాయలసీమ ఎప్పటినుంచో వెనుకబడిన ప్రాంతం..ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతం..ఇలాంటి ప్రాంతంలో సాగునీరు అందించి ఫ్యాక్షనిజాన్ని రూపుమాపి ఇక్కడ ఉపాధి అవకాశాలు కల్పించడానికి అన్నివిధాలా కృషిచేసిన నాయకుడు మన చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయంగా తెలుగుదేశం పార్టీ వారిపై ఎంతో దౌర్జన్యం చేశారు. లోకేష్ బాబు యువగళం పాదయాత్ర ప్రారంభిస్తే ఎన్నో అడ్డంకులు సృష్టించారు.కుప్పం నుంచి విశాఖ దాకా ప్రతీ చోటా అడ్డంకులు సృష్టించినా ధైర్యంగా ఎదురొడ్డి నిలబడి పార్టీని ముందుకు తీసుకెళ్లిన ఘనత నారా లోకేష్ గారికే దక్కింది.. గత ఎన్నికల్లో భారీ మెజారిటీతో కూటమి అధికారంలోకి రావడానికి యువగళం పాదయాత్ర కూడా ఒక ప్రధాన కారణం..తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ జాతీయ భావాలు కలిగిన పార్టీ..ప్రాంతీయ పార్టీగా ఉన్నా కేంద్రంలో ఎన్నోసార్లు చక్రం తిప్పిన ఘనత తెలుగుదేశం పార్టీది.. ఈ విధంగా అన్ని అంశాల్లో రాష్ట్ర అభివృద్ధికి ముందుండి నడిపించేటువంటి పార్టీ తెలుగుదేశం మన నాయకుడు చంద్రబాబు నాయుడు ఆధునిక రాజకీయ తత్వశాస్త్రం తెలిసిన ఎన్నోఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు యొక్క ప్రస్థానాన్ని ఒక పాఠ్యాంశంగా తీసుకోవాలనేదే రాజకీయ వేదికగా తెలియజేస్తున్న కడపలో మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి నాయకుడు కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

# "నందమూరి తారక రామారావు"

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళి అర్పించడం జరిగినది. సినిమా రంగంలో మకుటం లేని మహారాజుగా ఎన్నో సాంఘిక పౌరాణిక



చిత్రాలు తీసిన ఘనత ఎన్టీఆర్కే దక్కిందని మరియు పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం జనతా వస్త్రాల పంపిణీ కార్యక్రమం. మహిళలకు ఆస్తి హక్కు. యువతను రాజకీయ రంగంలో తీసుకొని వచ్చిన ఘనత ఎన్టీఆర్ తగ్గిందని. మహిళలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి 33% కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కి దక్కిందని. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు బడుగు బలహీన వర్గాల వారికి పక్కా గృహ నిర్మాణం మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకుని వచ్చిన ఘనత ఎన్టీఆర్కి దక్కిందని కొనియాడిరీ. అనంతరం జిల్లా పరిషత్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి. పి. సి.ఆర్ .సర్కిల్లోని. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి. ఎన్టీఆర్‌కి భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భారతరత్న అవార్డు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార తెలుగుదేశం పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. జయప్రకాష్ నాయుడు. క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్. తెలుగుదేశం పార్టీ నాయకులు సతీష్, రఘు, గోపి, జాఫర్, విజయ్ కుమార్, నాగలక్ష్మి, మధు, సంతపేట దేవా, సుధీర్, చిట్టి. ప్రతిమ గోవిందరాజులు, మనోహర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ ఆదేశాల మేరకుమండల పార్టీ



అధ్యక్షులు సి సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 11 గంటలకు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మొదట మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఎమ్మెల్యే తండ్రి చెన్నకేశవ నాయుడు మాజీ జెడ్పిటిసి సభ్యులు బాలాజీ నాయుడు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ హేమాద్రి నాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భారీ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. తర్వాత అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ తమ గుండెల్లో పవిత్రమైన స్థానాన్ని ఇచ్చారు. అలాంటి అతి కొద్దిమంది మహానుభావుల్లో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అని కీర్తించారు. ఆ మహా నాయకుడి స్ఫూర్తితోనే ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతూ.. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ నవ్యాంధ్ర నిర్మాణానికి బాటలు వేస్తున్నారని చెన్నకేశవ నాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధికార ప్రతినిధి బాలసుబ్రహ్మణ్యం యాదవ్,సర్పంచ్ అరుణ్ కుమార్, నాయకులు జయదేవ నాయుడు, మాజీ సర్పంచులు రవి నాయుడు,జయచంద్ర నాయుడు,ఉదయ మధుసూదన్నాయుడు, జయచంద్ర గౌడ్, సుబ్రహ్మణ్యం గౌడ్, త్యాగరాజు నాయుడు, రవి, గోపి, వివిధ హోదాల్లో పనిచేస్తున్న పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు "ఎన్టీఆర్"

## -ఎస్వీయు వీసీ సిహెచ్.అప్పారావు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతదేశం గర్వించదగ్గ మహా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సిహెచ్.అప్పారావు అభిప్రాయపడ్డారు. బుధవారం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా వర్సిటీ సెనేట్ హాల్ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విసి అప్పారావు, రిజిస్ట్రార్ ఎం.భూపతి నాయుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ..ఎన్టీఆర్ అనే వ్యక్తి కేవలం సినిమా నటుడు,రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, సామాన్యులకు సైతం గొంతుక ఇచ్చి తెలుగు వారి గౌరవాన్ని పెంచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆచంచలమైన క్రమశిక్షణ,సేవా దుప్పదంతో నాయకత్వం వహించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. అనంతరం భూపతి నాయుడు మాట్లాడుతూ..ఎన్టీఆర్ దృఢమైన క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఎస్వీయూ ఉద్యోగులు ఈ లక్షణాలను అనుకరించాలని,పనికి సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. ఎస్వియు కాలేజ్ ఆఫ్




సీఎం అండ్ సిఎస్ ప్రిన్సిపాల్ ఆచార్య నరసయ్య మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వర్గాలకు సాధికారత కల్పించడంలో ఎన్టీఆర్ చేసిన ప్రయత్నాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి మండలి డీన్ ఆచార్య ఎన్.చంద్రాయుడు, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ వి.సురేష్, మాజీ పాలకమండలి సభ్యుడు పి.ఆచార్య బాల సిద్ధముని,ఆచార్య జి. ఆదినారాయణ, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం పునరుద్ధరణ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఈ నెల 30 న కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల మధ్య ఆంజనేయ స్వామి వారికి మహా సంప్రోచ్న, మహాకుంభాభిషేకం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి రావాలని శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన ఏ ఈ ఓ. రవీంద్ర బాబు బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ని ఆహ్వానించారు.



# తెలుగు జాతికి వన్నె తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్: ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు జాతికి గుర్తింపు తీసుకువచ్చారని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కె.సంతోష రావు మాట్లాడుతూ సమయ పాలన అంశంలో మనం ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఆయన నటనా చాతుర్యం,రాజకీయ చతురతతో తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఆ సంస్కరణలు నేటికీ ప్రజాదరణ పొందుతుండడం చాలా గొప్ప విషయమని తెలిపారు.అనంతరం సంస్థ డైరెక్టర్లు కె.గురవయ్య,పి. ఆయూబ్ ఖాన్, వై.లక్ష్మీనరసయ్య తదితరులు మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటసార్వభౌముడుగా పేరుగాంచిన ఎన్టీఆర్ రాజకీయ జీవితంలో కూడా ఎదిగి తన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అవార్డును అందుకోవడం, అలాగే ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ ను అందుకోవడం గొప్ప విషయమన్నారు.ఆయన ఆశయాల సాధనను ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, కె. ఆదిశేషయ్య, జనరల్ మేనేజర్లు ప్రసాద్, వెంకట రాజు,రామచంద్ర రావు,సురేంద్ర రావు,శ్రీకాంత్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** ఈ నెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సచివాలయంలో ఘనంగా నిర్వహించాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు యోగాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నేటి నుండి 30వ తేదీ వరకు సచివాలయ ఉద్యో గులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ పీడీలు శ్రావణి, రసూల్, పీఈటీ రంగారెడ్డి, రాజేంద్రనాయుడు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# యుగ పురుషుడు ఎన్టీఆర్ - తరతరాలకు తరగని వెలుగు

**- మహానాడులో తారకరాముడిని స్మరించుకున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** తరతరాలకు తరగని వెలుగు, యుగపురుషుడు ఎన్‌టిఆర్ అని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. కడప వేదికగా జరుగుతున్న రెండో రోజు మహానాడులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాచిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ఆ మహ నేతను స్మరించుకోవడంతో పాటు ఎన్టీఆర్ తెలుగుజాతికి అందించిన సేవలను గుర్తుకు చేసుకున్నారు.'కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. మహా పురుషులౌతారు. తరతరాలకు తరగని వెలుగవుతారు ఇలవేలుపులౌతారు..' అంటూ వేటూరి రాసిన పాట.. తెలుగుతెర ఇలవేల్పు నందమూరి తారక రామారావుకు సరిగ్గా సరిపోతుందని చెప్పారు. ఆయన సినీ ప్రస్థానం అంతా ఆ పాట పల్లవిలోనే కనిపిస్తుందని తెలిపారు. చిత్ర పరిశ్రమలో ఎంతో మంది నటులు ఉంటారు. వివిధ తరహా పాత్రలు పోషించి ప్రేక్షకుల్ని మెప్పిస్తారు. కానీ, ప్రేక్షకులు దైవంగా భావించే మహానటుడు ఎన్.టి.రామారావు ఒక్కరేనన్నారాయన. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం అహర్నిశలు శ్రమించిన నందమూరి తారక రామారావు, ప్రజా సేవకుడిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించి, ప్రజాస్వామ్య విలువల్ని కాపాడి, అసలుసిసలైన రాజకీయనేతగా, రాజకీయాలకే వన్నె తెచ్చి.. ఎందరికో ఆదర్శంగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో ఎంతో మంది మహానుభావులు పుట్టారు. వారి వారి రంగాల్లో అద్భుతమైన విజయాలు సాధించి పది మందికీ ఆదర్శంగా నిలిచారు. అయితే అందులో కొందరు కారణజన్ములుగా పేరు తెచ్చుకున్నారు. ప్రజలు వారిని దైవంగా కొలిచారు. తమ గుండెల్లో పవిత్రమైన స్థానాన్ని ఇచ్చారు. అలాంటి అతి కొద్దిమంది మహానుభావుల్లో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అని కీర్తించారు. ఆ మహా నాయకుడి స్ఫూర్తితోనే ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతూ.. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ నవ్యాంధ్ర నిర్మాణానికి బాటలు వేస్తున్నారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

## కుప్పంలో ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి



**కుప్పం మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను కుప్పం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని పలువురు తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కుప్పం పురపాలక సంఘం కార్యాల యం నందు కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని ఇటీవల ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించామన్నారు.

## రుయా ఆసుపత్రిలో డాక్టర్ ఎన్టీఆర్ జయంతి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఈ సందర్భంగా చిన్న పిల్లల విభాగపతి డాక్టర్ మనోహర్



మాట్లాడుతూ డాక్టర్ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఇక నుండి ప్రతీ సంవత్సరం మే 28 తేదీన ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా వైద్యులకు వైద్య విద్యార్థులకు డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల విభాగ వైద్యులు డాక్టర్ జయచంద్ర నాయుడు, చిన్నపిల్లల వైద్యులు, పీజీ యూజీ వైద్య విద్యార్థులు, నర్సింగ్ సూపర్నెంట్ అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమానికి ఎన్టీఆర్ సేవలు ఎనలేనివి



**సత్యవేడు, మేజర్ న్యూస్:** నిరుపేదల సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు చేసిన సేవలు ఎనలేనివని తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రాజశేఖర్ తమ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీరంగంలోనే కాక రాజకీయంలోనూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్దే అన్నారు. ప్రధానంగా నిరుపేదలు ఆకలితో అలమటించకుండా కిలో బియ్యం రెండు రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. దీంతోపాటు పరిపాలన సౌలభ్యం కోసం మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇదేగాక మహిళలకు ఆస్తుల సమాన వాటా తెలుగు గంగ ప్రాజెక్టు వంటి ఎన్నో పథకాలను తీసుకొచ్చి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఎన్టీఆర్ నిలిచిపోయారు అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిటి త్యాగరాజు ఆర్ఐ సురేష్,వీఆర్వో వినోద్ కుమార్ సేల్వం సామాజిక కార్యకర్త శివానందం తదితరులు పాల్గొన్నారు.

## పివికేఎన్ కళాశాలలో ఎన్టీఆర్ జయంతి

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పివి కేఎన్ కళాశాలలో బుధవారం ఎన్టీఆర్ జ యంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్ జ్యోతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుజాతికి గుర్తింపు తెచ్చి న వ్యక్తి గొప్ప మహనీయుడు అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.నాగేంద్ర, కళాశాల సూప రైంట్ విజయ్ కుమార్ చరిత్ర అధ్యాపకులు రెడ్డిబాషా కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ సేవలు ఎనలేనివి : టూటౌన్ సిఐ



**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు నందమూరి తారక రామారావు 102వ జయంతిని బుధవారం టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సిఐ మాట్లాడుతూ పేదల కోసం ఎన్టీఆర్ ఎన్నో పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలు ఎనలేనివని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను నేటికీ తెలుగు రాష్ట్ర ప్రజలు గుండెల్లో నిలుపుకున్నారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే తన దేవుళ్ళని చెప్పిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తామర రామారావు అన్నారు. ఆయనను నేటి యువత సైతం స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధికి దేశాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సీఐ నెట్టి కంఠయ్య పిలుపునిచ్చారు.

## ఆటో డ్రైవర్లు కౌన్సిలింగ్

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు ట్రాఫిక్ సిఐ నిత్య బాబు తమ సిబ్బందితో నగరంలోని బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చిత్తూరు గాంధీ విగ్రహం పరిధిలో యూనిఫాం లేకుండా ఆటోలు నడుపుతున్న డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లు సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ కు లైసెన్సు, వాహన రికార్డులు, యూనిఫామ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆపడం చేయరాదని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను



వాహనంలో ఎక్కించుకోరాదని, ఆటోడ్రైవర్లు విధిగా ఇన్సూరెన్స్ కట్టాలని, రోడ్ ట్యాక్స్ చెల్లించాలని, ఆటోలలో సౌండ్ బాక్సులు ఉంటే వాటిని తొలగించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, అతివేగంగా వెళ్లేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని పేర్కొన్నారు.

## మహానాడు కార్యక్రమం చరిత్ర తిరగ రాస్తుంది

**ఓజిలి, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు పేర్కొన్నా రు. పేదవాడికి పట్టెడన్నం, ఆత్మ గౌరవం, ఆర్థిక అభ్యు న్నతే లక్ష్యంగా ఎన్టీఆర్ ఏ ఆశయాలతో పార్టీని ప్రారం భించారో, వాటినే ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకుని వెళ్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీఆధ్వ ర్యంలో కడపలో కడపలో నిర్వహిస్తున్న నిర మహానాడు కార్యక్రమానికి ఓజిలి మండలం నుంచి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ నెలవల



సుబ్రమణ్యంల సారథ్యంలో మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడులా వేలాదిమంది ప్రతి నిధులతో మంచి చెడులు, విధానాలు, ఆలోచనలు చర్చించుకునే ఏకైక పార్టీ మాత్రం తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. మహానాడు కార్యక్రమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని సీఎం నారా చంద్ర బాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నేను ఒక కార్యకర్తగా తెలుగుదేశం పార్టీ అభిమానిగా పోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**- నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ .ఫజులుల్లా అన్నారు. నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ భవనంలో బుధవారం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా ఆధ్వర్యంలో యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక



రుగ్మతలకు గురవుతున్నా రన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. యోగాపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా గంగజాతర చాటింపు

**సత్యవేడు, మేజర్ న్యూస్:** పట్టణంలో గంగజాతరకు బుధవారం చాటింపు వేశారు. దీంతో పట్టణానికి జాతర కళ వచ్చింది. చాటింపు నేపథ్యంలో పట్టణంలోని గంగ మిట్ట వద్ద గంగమ్మ కొలువుతీరే శక్తి ఆలయం వద్ద చలువ పందిళ్ళు వేసి అమ్మవారి కలశాన్ని ప్రతిష్ఠించారు. దీంతో మహిళ భక్తులు అధిక సంఖ్యలో ఇండ్ల నుంచి అంబళ్ళ పాత్రలతో వచ్చి అమ్మవారికి అంబళ్ళు పోసి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. జాతర నిర్వాహకులు అడ్వకేట్ గోపీనాథ్, సోము శెట్టి, ప్రసాద్, రాజేష్, మురళి సదమయ్య, విజయానందం, కోదండం తదితరుల సమక్షంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని పోలిమేరలో సాంప్రదాయ బద్ధంగా చాటింపు వేశారు. జూన్ 5వ తేదీ రెండో చాటింపు 10,11వ తేదీల్లో పట్టణంలో అంగరంగ వైభవంగా గంగజాతర జరగనుంది.

## గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని టపాఇండ్లు గ్రామ సమీపాన ఉన్న జాతీయ రహదారిపై లారీ నడుపుతున్న డ్రైవర్ ధనశేఖర్ (41) అను అతను మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. వివరాల మేరకు నెల్లూరు నుంచి తడ మండల పరిధిలో ఉన్న శ్రీ సిటీ



కంపెనీకి కంపెనీకి సంబంధించిన మెటీరియల్ లారీలో తీసుకొని పోతూ ఉండగా, టపాఇల్లు వద్దకి వచ్చేసరికి దనశేఖర్‌కు గుండె నొప్పి రావడంతో లారీని రోడ్డు డివైడర్ పై ఉంచి లారీలోని బాధపడుతుండగా, అటు వెళుతున్న వాహనదారులు గమనించి, స్వర్ణ టోల్ వే అంబులెన్స్‌కు ఫోన్ చేయడంతో అంబులెన్స్ వారు వచ్చి ప్రథమ చికిత్స చేసి అతన్ని సూళ్లూరుపేట హాస్పిటల్‌కు తరలిస్తూ ఉండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. ఈ విషయం పోలీసులకు తెలపడంతో పోలీసు వారు మృతుడు బంధువులకు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డీలర్ వ్యవస్థ ద్వారానే రేషన్ సరుకులు పంపిణీకి సిద్ధం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** వ్యాన్లు ద్వారా పేదలకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీకి మంగళం, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థలో సమకాలీన మార్పులు చేస్తూ పాత విధానానికి శ్రీకారం చుట్టింది. ఇందుకు ప్రత్యేక దృష్టిసారించి సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా చర్యలు తీసుకున్నారు.



జూన్ నుంచి చౌక దుకాణాల ద్వారా సరుకులు పంపిణీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఆయా మండలాల తహసిల్దార్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా సూళ్లూరుపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు తహసిల్దార్ నరసింహారావు ఆధార్యంలో బుధవారం రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నరసింహారావు మాట్లాడుతూ పాత పద్ధతిలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ చౌక దుకాణాల వద్ద సరుకుల వివరాలు తెలిపే పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వృద్ధులకు ఇళ్ల వద్దకు వెళ్లి సరుకులు పంపిణీ చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అనంతరం పలువురు రేషన్ షాపుల డీలర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డీలర్ వ్యవస్థను ప్రారంభించి చౌక దుకాణాలు ద్వారా రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకోవడం పై సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సరుకులు పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. అయితే కొన్ని సమకాలీన మార్పులు చేస్తే రేషన్ సరుకుల పంపిణీ సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండలంలోని రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

## మహానాడుకు నగరి తెదేపా నాయకులు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపల్ పరిధిలో గల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఐదు కారులలో నగరి పట్టణం నుండి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతి నిధి జ్యోతి నాయుడు జిల్లా ఎస్సీ ఎస్టీ నాయకులు ఆలిముత్తు జిల్లా కార్యదర్శి బాలాజీ మాజీ ప్రధాన కార్యదర్శి గుణశేఖర్ యువవత నాయకులు ఎం మీ శ్రీనివాసన్ ఎంవి బాబు నాయకులు మదన్ కుమార్, గోపి, టీ చిట్టి ఆర్ అశోక్ తదితరులు వెళ్లారు.

## పోలేరమ్మకు సారే సమర్పించిన రిషితరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని బీవీ పురం గొల్లపల్లి గ్రామం శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మ వారి జాతర సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే బొద్దల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి సారే సమర్పించి అమ్మవారిని దర్శించు కున్నారు. శ్రీకాళహస్తి ప్రజలు ఎల్లవేళలా అష్టై శ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతో షాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంపేడు రవీంద్రారెడ్డి వెంకట సుబ్బారెడ్డి, పుల్లూరు కృష్ణ రెడ్డి, దేవేంద్ర, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా గంగ జాతర



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్ కె వి బి పేట పంచాయతీ ఇందిరా కాలనీ గ్రామంలో జరిగిన గంగమ్మ జాతరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కోపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హేమంత్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి మేదవాడ రాఘవ, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై, కార్వేటి నగరం మండల విజయ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఉదయ్ జనసేన పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగాతో శ్వాస, శక్తి, ప్రశాంతత సాధించవచ్చు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** యోగాతో శ్వాస, శక్తి, ప్రశాంతత సాధించవచ్చుని ఏ ఓ విద్యావతి పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్ర మాల్లో భాగంగా బుధవారం ఉదయం కార్వేటి నగర వెలుగు కార్యాలయంలో మూడు రోజులు పాటు యోగాపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్వాస, ప్రశాంతత శక్తి ప్రతి ఒక్కరికీ అవసరమని, యోగా చేస్తే శ్వాస, శక్తి, ప్రశాంతత పెరుగుతుందని, ప్రతి ఒక్కరు రోజు యోగా చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఏదో ఒక సమయంలో ఒత్తిడికి గురౌవుతరని, ఒత్తిడి నుండి విముక్తి పొందాలంటే యోగా ఎంతోగాను ఉపయోగపడుతుందని తెలిపారు. మీ తోపాటుగా మీ కుటుంబ సభ్యులు, గ్రామంలోని ప్రజలకు యోగ పై పూర్తి అవగాహన కలిగించి అందరూ ప్రతి రోజు యోగా చేసుకుని విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలో నెల రోజులు పాటు కొన్ని ప్రాంతాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఘనంగా ఎన్టీరామారావు జయంతి

**తిరుపతి పొలిటికల్ మేజర్‌న్యూస్:** ఎపీజీ అండ్ బీసీ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సంస్థాపక అధ్యక్షులు శ్రీ నందమూరి తారక రామారావులి 102వ జయంతి సందర్భంగా మహానాడు నిర్వహించి కడపలో బుధవారం అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని చేపట్టా రు. నందమూరి తారక రామారావు దేవుళ్ళ సమానమే దేవాలయం అని అందించే నినా దంతో ఈ పార్టీని స్థాపించి తీసుకెళ్ళాడు అదే ఆశయ సాధన కోసం నారా చంద్రబాబు నాయుడు జాతీయ పార్టీ ప్రజా సంక్షేమమే మా యొక్క ధ్యేయము అదేవిధంగా విశ్వ విఖ్యాత ప్రజా నాయకుడు అయినటువంటి నందమూరి తారక రామారావుకి భారతరత్న అవార్డు ఇవ్వాలని, తెలుగుదేశం పార్టీ యువ తకు ప్రాధాన్యం ఇవ్వాలి. శ్రీ శక్తి ఉపయోగించుకోవాలి. అదే కాకుండా ఈ రోజున కార్యకర్త అధినేత నిర్మూలనే గేయంగా రైతు శ్రేయస్సు నారా లోకేష్ మంగళవారం ప్రకటించారు. ఈ ఆరు శాసనాలు కూడా మరి ప్రజల్లోకి తీసుకెళ్లి శాసనాన్ని ప్రజలకు చేరువ చేసి ప్రజా పరిపాలన ఏ విధంగా కూడా తెలుగుదేశం పార్టీ యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటు వంటి తెలుగు జాతి సాధన కోసం కృషి చేయాలని కోరుకుంటూ తిరుపతిలో బుధ వారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయ కులు టౌన్ క్లబ్ నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహా నికి పాలాభిషేకం వేసి నివాళులర్పించి సంద ర్భంగా వైభవంగా ఉత్సవాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, శ్రీధర్ వర్మ,చినబాబు, రాష్ట్ర డైరెక్టర్ పూకా విజయ్ కుమార్, కరాటే చంద్ర, సూరా సుధాకర్ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, బ్యాంక్ శాంతమ్మ, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మహిళలు, యువత విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

**సూళ్లూరుపేటలో ఎన్టీఆర్ జయంతి**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి నందమూరి అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వేనాటి సతీష్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పార్టీ స్థాపించిన అనతికాలంలోనే ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలను చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని, అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ద్వారా మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో చిట్టే టి పెరుమాళ్, నూలేటి రమణయ్య, రమేష్,అలవల శ్రీను, నాప మునిరాజ తదితరులు పాల్గొన్నారు.

**దొరవారిసత్రంలో...**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో, తహశీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో గోవర్ధన్ తహశీల్దార్ శైలకుమారి మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాలరెడ్డి ఆధ్వ ర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు ఈ సంద ర్భంగా దువ్వూరు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీ రామారావు బడుగు బలహీన వర్గాల వారికి ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఏవో రఘు రామయ్య ఏపీఓ ఉషారాణి పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చౌడేపల్లిలో ఎన్టీఆర్ జయంతి**

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు సినీ, రాజకీయ రంగాలలో విశ్వవిఖ్యాతుడు, పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి తెలుగు ప్రజల గుండె చప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా చౌడేపల్లి బస్టాండ్ నందు ఆ మహనీయునికి టీడీపీ మండల అధ్యక్షులు గువ్వల రమేష్‌రెడ్డి (చిట్టి) మా ట్లాడుతూ నందమూరి తారక రామారావు మన మధ్య లేకపోయిన మన గుండెల్లో చిర స్థాయిగా నిలిచి వున్నారన్నారు. నాయకులు కార్యకర్తలు కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. మరోకసారి ఎన్టీఆర్‌ను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు బోయకొండ సుబ్బు, భూషణ, మనీ, బాలాజీ, రాజారెడ్డి, వెంకట రమణ, పవన్, అర్జున్ రాయల్, ముని వెంక టప్ప, చంగల్ రాయుడు, కుమార్ రాజు, రామిరెడ్డి, నారాయణరాజు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాలుగొన్నారు.

**కార్వేటినగరంలో...**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడు కలు గాంధ్ల మిట్ట కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నంద మూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్టీ అధ్యక్షులు వాసు దేవరెడ్డి, బీసీ సెల్ నాయకులు రవియాదవ్, నటరాజ్,రవి కుమార్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, కృష్ణయ్య, మాదిరాజు మురళి కృష్ణ రాజు, సందాని, సోమ శేఖర్, యాకూబ్, సుబ్బా రెడ్డి, పరంధామ, రుక్కుబాబు, దయా నిధి, ఫయాజ్, నియాజ్, తాజు, కృష్ణమరాజు, ప్రసాద్, సిద్ధూ, బలరాం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







**తడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి**

**తడ, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు తడ మండల కార్యాలయం నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. తడ ఎంపీడీవో శేఖర్ నాయక్ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం ఎంపీడీవో మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నంద మూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి నంద మూరి తారక రామారావు అని, కడపలో జరిగే మహానాడులో ఎన్టీ రామారావుని స్మరిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ పగ్గాలను నారా చంద్రబాబు నాయుడు చేపట్టినప్పటి నుండి పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కార్యాలయ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

**యుగపురుషుడు ఎన్టీఆర్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో పట్టణ అధ్య క్షులు గెడిపూడి విజయకుమార్ సూచనలతో బుధవారం మాజీ కౌన్సిలర్ భీమాల ముని క్రిష్ణ, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వా హక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి ఆధ్వర్యం లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్టీసీ బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభి షేకం చేసి పూలతో అలంకరించి, మిటా యిలు సమర్పించి 102 వజయంతి వేడుకను తెలుగు తమ్ము ళ్ళు, తెలుగు మహిళలు. అన్న అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. బొజ్జల రిషితరెడ్డి మాట్లాడుతూ యుగ పురు షుడు, తెలుగు వారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వేడుకలో పాల్గొన్న నాయకులు మునిరాజ నాయుడు, గుర్రప్పశెట్టి, షాకీరాలి, సుబ్బయ్య, ఖాదర్ బాషా, జీలానీ బాషా, డివి నారా యణ, గోపీనాథ్, వెంకటేష్ చౌదరి, కెవి ప్రతాప్, మురళి, ఎమ్మెస్ రెడ్డి, ఆర్ముగం, భాస్కర్ గౌడ్, వెంకటరమణ, అస్మత్, అశోక్, ఖాదర్ వలి, ప్రవీణ్ చౌదరి, బాలాజీ, శివారెడ్డి, మణి, శేఖర్, కరీమ్, సిద్దులయ్య, తెలుగు మహిళలు సుమతి, మల్లీశ్వరి, రేణు కాదేవి, కుమారి, అనూషా, అమరావతి, పద్మ, చంద్రకళ, చంద్రమ్మ, సుభాషిణి, అము లు, మాధవి పాల్గొన్నారు.







## గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి సేవలో ప్రముఖులు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామిని ఎం.ఎస్ రేనా ప్రకాష్ ఐఏఎఎస్ అడిషనల్ డిప్యూటీ కంట్రోల్లర్. ఆడిటర్ జనరల్ స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ కార్య నిర్వహణ అధికారి స్వాగతం పలికి స్వామి దర్శనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏర్పేడు తాహసిల్దారు భార్గవి, ఆలయ ప్రధాన అర్చకులు వంశీకృష్ణ, మాజీ చైర్మన్ బత్తల గిరి నాయుడు, గుడిమల్లం గ్రామస్తులు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామానుజ పల్లిలో శ్రీరాములు గుడి కుంభాభిషేకం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని రామానుజ పల్లి గ్రామం శ్రీరాములు వారి గుడి కుంభాభిషేకం మహోత్సవం కార్యక్రమంలో బొజ్జల రిషిత రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం



**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** యోగా చేయడం వల్ల మానసిక మిత్రులకు దూరంగా ఉండవచ్చునని ఎంపీడీవో లీలా మాధవి అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి అధికారులతో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షణ ఇచ్చారు. నిత్యం ప్రజలతో వారి సమస్యల పట్ల చర్యలు తీసుకునే అధికారులు యోగా చేయడం వల్ల వారి పడే ఒత్తిడి లకు దూరంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేయడం వల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవిస్తారన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని నాలుగు రోజులపాటు నిర్వహిస్తారని ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉద్యోగులుదురు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో యోగా శిక్షణ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** యోగా శిక్షణ కార్యక్రమాలు మూడు రోజుల పాటు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందనకి పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గ్రామ సచివాలయ సిబ్బంది యోగ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజుల శిక్షణ అనంతరం గ్రామాలలో సచివాలయ సిబ్బంది, శిక్షణ పొందిన వారు యోగా శిక్షణ ఇస్తారు.

## ప్రతి నెల పరిశుభ్రత దినోత్సవం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్త్రీలో నెల సరి జరిగే రుతుస్రావం ఒక సాధారణ ప్రక్రియ అని బొమ్మసముద్రం పిహెచ్ సి డాక్టర్ రష్మిత అన్నారు. బుధవారం రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా పీహెచ్సీలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ శుచి, శుభ్రత పాటిస్తే ఆనందం మన సొంతం సొంతమవుతుందన్నారు. ప్రతి ఏటా ప్రపంచ నెలసరి పరిశుభ్రత దినోత్సవం మే 28 వ తేదిన జరపబడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఎంఎల్ హెచ్ పి కనీసం 10 ఇళ్ళు సందర్శించి నెలసరి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని సూచించారు. నెలవారి ఉండడం అంటే ఆరోగ్య కరమైన వృద్ధిని కలిగి ఉండడమన్నారు. ఇది వ్యాధి కాదని ఈ విషయంలో సిగ్గు పడవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ సమయంలో కూడా సాధారణముగా చేసే ప్రతి పని చేసుకోవచ్చని, బహిస్టు సమయంలో విశ్రాంతి, పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. వ్యాయామం నెలసరి సమయంలో వచ్చే నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శశికళ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు స్మార్ట్‌ఫోన్ ఆధారిత సమాచారం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులకు స్మార్ట్‌ఫోన్ ఆధారిత వ్యవసాయ సమాచారం అందించేదుకు, రైతులకు డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా శిక్షణ ఇస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి రాబీబా తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల పై రాయలపేట రైతు సేవ కేంద్రంలో బుధవారం రైతులకు డిజిటల్ నైపుణ్యంపై శిక్షణ నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ (విహెచ్, పెద్దపంజాణి) డి.శ్రీనివాసులు రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ డిజిటల్ శిక్షణ కార్యక్రమం రైతులలో సాంకేతిక అవగాహనను పెంచి. స్మార్ట్‌ఫోన్ ఆధారిత వ్యవసాయ సమాచారం, యూపీఐ లావాదేవీలు, ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్ల వాడకం, వాతావరణ సమాచారంతో పాటు మార్కెట్ ధరలు తెలుసుకోవడానికి ప్లాంటిక్స్, అగ్రి సెంట్రల్ వంటి వ్యవసాయానికి ఉపయోగపడు వివిధ యాప్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. వివిధ ప్రభుత్వ పథకాలలో రైతులకు సంబంధించి వెబ్సైట్ల వినియోగం, యూట్యూబ్ ద్వారా రైతులు అధునాతన సాంకేతికను ఉపయోగించుకుని వ్యవసాయంలో సాంకేతిక మెలుకువలు విసిచ్చినా కార్యక్రమంలో రైతులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన రైతుతో పాటు 29 మంది రైతులు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి రాబీబా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ ఏ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నటసార్వభౌముడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని చిత్తూరు టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య తెలిపారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు వ్యవస్థలో సంస్కరణలు చేసి పోలీసులకు గౌరవం తీసుకొచ్చిన మహనీయుడని, పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అమలు చేసిన మహనీయుడని అన్నారు.

**చౌడపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి**

**చౌడపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిపాలన భవనంలోని తాసిల్దార్ కార్యాలయంలో దివంగత నేత ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తహసిల్దార్ హనుమంతు ఆధ్వర్యం లో కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పుంగనూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి**

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని గోకుల్ సర్కులందు నందు బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పెద్ద ఎత్తున కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు నటసార్వభౌముడు స్వర్గీయ మాజీ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నార్నన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రత్నమ్మ మండల ప్రధాన కార్యదర్శి మోపురి మోహన్ క్లస్టర్ఇంచార్జ్ గంగాధర్ సమీపతి యాదవ్ భీంగనిపల్లి మాజీ సర్పంచ్ రమణ మంగళం సోమశేఖర్ సంజీవ మురగ శేఖర సుధాకర్ రెడ్డి రమణ ఆనంద అదవి నాదకుంట శ్రీనివాసులు చదల వెంకటరెడ్డి వడ్డెర సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం అంజిరెడ్డి కంగా నెలూరు రమణ రాంపల్లి వెంకటరమణ నాగన్న కృష్ణ రాంబాబు హరి ఆనంద మాధవ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**యుగపురుషుడు ఎన్టీఆర్**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు యుగ పురుషుడు అని ఉమ్మడి జిల్లా టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి చిన్నబాబు, వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని కడపలో జరుగుతున్న మహానాడు వేదికలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

**ఎస్ఆర్‌పురంలో...**

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని టిడిపి యువ నాయకుడు సాఫ్ట్వేర్ బాలు అన్నారు ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా పిల్లారి కుప్పం క్రాస్ రోడ్డు జంక్షన్‌లో భారీ కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా సాఫ్ట్వేర్ బాలు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీలో చేసిన సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అందించిన మహోన్నతుడు నందమూరి తారక రామారావు అని సాఫ్ట్వేర్ బాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ గల్లా గిరి, వంశీ, వినయ్, దుర్గా, తిరుమల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పుంగనూరులో...**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్ తన నివాస ప్రాంతంలో ఎన్.టి.ఆర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు నటసార్వభౌముడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నార్నన్నారు సినిమా రంగంలో ఆయన సాధించిన విజయాలు పౌరాణిక పాత్రలకు ఆయన ఇచ్చిన జీవం అద్భుతం అని ఆయన ఒక గొప్ప నటుడుగానే కాకుండా రాజకీయాల్లోకి వచ్చి సామాన్య ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజా నాయకుడు ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు ఈ కార్యక్రమంలో మోహన్ నాయుడు అనిల్ రాయల్ సూర్య నూర్ ముజ్జు అఫ్రోజ్ అప్సర్ జగదీష్ ఫర్వీన్ ముబారక్ పెద్ద సంఖ్యల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.














## యస్వీయూ పరీక్షల డీన్‌గా సురేంద్ర బాబు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరీక్షల డీన్‌గా యస్వీయూ లైబ్రేరియన్ ఆచార్య కె.సురేంద్ర బాబును నియమిస్తూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఉత్తర్వులు అందజేశారు. కాగా సురేంద్ర బాబు దశాబ్ద కాలంగా యస్వీయూ గ్రంథాలయ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 25 సంవత్సరాలుగా అధ్యాపకులుగా యస్వీయూలో పనిచేస్తున్నారు.

## వైభవంగా అర్జునుని తపస్సు ఘట్టం



**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్:** మండలంలోని చీకూరుపల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ముందు బుధవారం జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా అర్జునుని తపస్సు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అర్జున పాత్రధారుడు పాటలతో మెట్టు మెట్టు ఎక్కుతూ భక్తులను అలరించారు. పెళ్లయి బిడ్డలు. కలగని మహిళలు తడి బట్టలతో తపస్సు మాను చుట్టూ ప్రదక్షిణలు చేసి సాష్టాంగ నమస్కారములు చేసి వరాలు కోరుకున్నారు. సమస్త మానవ్ పూర్తిగా ఎక్కిన అర్జునుడు భక్తులకు నిమ్మపండు బొరుగులు విభూది అరటి పండ్లుకు భక్తులు ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో చీకూరుపల్లి, కెజీ సత్రం, సిఆర్ కాలనీ, కల్లూరుపల్లి, కాటప్పగారి పల్లి, పామినివాండ్లఊరు తదితర చుట్టుపక్కల గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్ దొంగ అరెస్ట్...ట్రాక్టర్ స్వాధీనం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ట్రాక్టర్ దొంగను అరెస్టు చేసినట్లు గుడిపాల ఎస్సై రామ్మోహన్ బుధవారం తెలిపారు. మీడియా సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ అర్ధరాత్రి తుమ్మల వారి పల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ నాయుడు తన ట్రాక్టర్ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన గుడిపాల పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక పరిజ్ఞానంతో ఆ ట్రాక్టర్ చిత్తూరు మీదుగా కలికిరి వైపు వెళ్లినట్లు గుర్తించారు. ముద్దాయి లైన అవినాష్ రెడ్డి, నితీష్ కుమార్ రెడ్డి, మరో వ్యక్తి మైనర్ బాలుడు లను బుధవారం చీలాపల్లి క్రాస్ రోడ్ వద్ద అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వీరు కలికిరి మండలం ,పారపట్ల గ్రామానికి చెందిన వారిని తెలిపారు. వీరిపై ఇప్పటికే మన జిల్లాలో సుమారు 15 మోటార్ సైకిల్ దొంగతనం కేసు, చైన్స్ స్నాచింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. వీరి ముగ్గురు కలిసి ట్రాక్టర్ మీద ఉన్న నెంబర్ ప్లేట్‌ని తీసి ఎవరికి అనుమానం రాకుండా బ్లూ కలర్ పెయింట్ వేసి తమిళనాడులో అమ్మడానికి పోతుండగా వీరిని అరెస్ట్ చేసినట్లుతెలిపారు. వీరిని విచారించగా వివిధ ప్రాంతాల్లో దొంగతనం చేసిన రెండు రాయల్ ఎన్ఫీల్డ్, 2 బజాజ్ పల్సర్, ఒక స్ప్లెండర్ ప్లస్, ఒక ప్యాషన్ ప్రో ద్విచక్ర వాహనాన్ని దొంగతనం చేసినట్లు నేరాని అంగీకరించారన్నారు. మోటార్ సైకిల్ విలువ 8 లక్షలు, ట్రాక్టర్ విలువ సుమారు పది లక్షలు మొత్తం 18 లక్షల విలువగల వాహనాలను సీజ్ చేసి వీరిని రిమాండ్ పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# తెలుగు వారికి ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్

(మొదటిపేజీ తరువాయి)



ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. నందమూరి తారక రామారావు 1923 మే 28న కృష్ణా జిల్లా, నిమ్మకూరు గ్రామలో జన్మించారని, విజయవాడలో విద్యాభ్యాసం పూర్తి చేసి ఆతరువాత కొంత కాలం సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగం చేసారన్నారు. కాని వారికి చిన్నతనం నుండే కళలపై ఆశక్తి ఉండడంతో ఉద్యోగం వదలి సినీ రంగంలో ప్రవేశించి సుమారుగా 300 సినిమాలకు పైగా చిత్రాల్లో నటించి శ్రీరాముడిగా, శ్రీకృష్ణుని పాత్ర పోషించి తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. సిని రంగంలో సుమారుగా 45సంలు తదనంతరం రాజకీయాల లోకి సుమారుగా 13సంలు ప్రస్తానం తరువాత 1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించి కేవలం 9మాసాలలోనే ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన తరువాత అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేశారని వాటిలో పేద ప్రజల ఆకలి





తీర్చడం కోసం రూ.2లకు కిలో బియ్యం, గురుకుల సంక్షేమ వసతి గృహాలు, ఉచిత విద్య, స్కాలర్ షిప్‌లు, జనతా వస్త్రాలు, తెలుగుగంగ నీటి ప్రాజెక్టులు వంటి సంక్షేమ పథకాలు అమలు చేసారని, మహిళల కొరకు తిరుపతిలో మొట్టమొదటిగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడిగా ఘనతను పొందారని తెలిపారు. అలగే పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు చేసారని తెలిపారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ స్థాయికి తెలిసేలా చేసారని తెలిపారు. అలాగే మహిళలకు ఆస్తిలో సమహక్కును తీసుకొచ్చారని తెలిపారు. సినీ, రాజకీయ జీవితంలో అనేక పురస్కారాలు పొందారిని వాటిలో భారత ప్రభుత్వ ప్రతిస్తాత్మకంగా అందిస్తున్న పద్మశ్రీ అవార్డు, మూడు జాతీయ చలన చిత్ర అవార్డులు, ఒక నంది అవార్డు పొందారని ఈ సందర్భంగా తెలిపారు. పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారని, చైతన్యరథం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు. తెలుగు ప్రజలకు గర్వకారణమైన వ్యక్తి తారకరామారావుని తెలుపుతూ వారి యొక్క జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందు కెల్లాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, ఆర్డీఓ రామ్మోహన్, డీఈఓ, రవి కుమార్, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలా దేవి, జిల్లా కోపరేటివ్ పిడి లక్ష్మి, జిల్లా అధికారులు, జిల్లా రచయితల సంఘం నాయకులు కోటా పురుషోత్తం, ఉదయ కుమార్, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా యాప్‌లో ప్రతి ఒక్కరూ నమోదుకండి

## ప్రతి ఒక్కరినీ యోగాంధ్ర యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించాలి : కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగపై అవగాహన పెంచేందుకు మండల, గ్రామ స్థాయి వరకు కార్యక్రమాలను చేపడు తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. యోగాంధ్ర-2025 కార్యక్రమాల నిర్వహణపై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ 11 అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించు కొని మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విరివిగా యోగాంధ్ర యాప్‌లో రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు ప్రతి ఒక్కరికి యోగపై అవగాహన కలిగేలా ప్రతి ఒక్కరిని యాప్ నందు రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. జిల్లా స్థాయిలో యోగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నేటి నుంచి గ్రామస్థాయిలో యోగా పోటీలు ప్రారంభించాలన్నారు. రోజువారి కార్యక్రమాలను సంబంధిత వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలాగే యోగాంధ్ర క్యూఆర్‌కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. జీఎస్ డబ్ల్యూఎస్ యాప్ నందు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పెద్దఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్నివర్గాల ప్రజలకు సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు మాస్టర్ ట్రైనర్‌ల శిక్షణ జరిగిందని, 3574 శిక్షకులు ఇప్పటి వరకూ నమోదు చేసుకుని శిక్షణ పొందుతున్నారన్నారు. జిల్లాలో 1,60,860వేల మంది ప్రజలు నమోదయ్యారన్నారు. జూన్ 21 నాటికి ప్రతీ ఒక్కరు యోగపై అవగాహన కలిగి, సాధన చేసే విధంగా ఉండాలన్నారు. క్యూఆర్ కోడ్ వినియోగించి త్వరితగతిన నమోదు కావచ్చన్నారు. జిల్లాలో యోగా యాప్‌లో పెద్దఎత్తున నమోదు చేసుకుని ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# అలిపిరి కాలినడక మార్గంలో అదనపు ఈఓ తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుండి ఏడవ మైలు వరకు ఉన్న అటవీ ప్రాంతాన్ని బుధవారం టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి తనిఖీ చేశారు. టీటీడీ అటవీ శాఖ, రాష్ట్ర అటవీశాఖ అధికారులతో కలిసి ఆయన కాలిబాట మార్గాన్ని పరిశీలించారు. నడకదారిలో ఏర్పాటు చేసి ఉన్న స్టాటిక్ కెమెరాలు, మోషన్ సెన్సార్ కెమెరాల పనితీరును ఆయన సమీక్షించారు. అటవీ ప్రాంతంలో మానవ-వన్యప్రాణి ఘర్షణ సమస్యను ఎదుర్కొనడానికి తాత్కాలికంగా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ నిఘా వీజీఓ రామ్ కుమార్, టీటీడీ అటవీరేంజ్ అధికారి దొరస్వామి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి మధుసూదన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.







# వైభవంగా వేణుగోపాల స్వామికి పుష్ప యాగం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలిసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల్ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా పుష్పయాగం పురస్కరించుకొని స్వామివారికి ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి తోమాల కొలువు పంచాంగ శ్రవణం త్యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించి. స్వామివారికి పాలు పెరుగు తేనె హరిద్రవం కూడిన స్నాపన తిరుమంజనం నిర్వహించారు. శుద్ధి రెండో గంట స్వామివారికి వేద పండితులు మంత్రోచ్ఛారణ వైభవంగా మంగళవాయిద్యాలు మధ్య పుష్పయోగం నిర్వహించారు. మూర్తులు పల్లకిపై స్వామివారు తిరువీధి ఉత్సవ నిర్వహించారు భక్తులు కర్పూరచి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు బహుమానం సర్వదర్శనం శుద్ధి ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఈఓ నాగరత్నం, ఏఈఓ రవి, సూపరిండెంట్ మునిశేఖర్, ఆలయ అధికారి సురేష్‌కుమార్, కంకణ భట్టాచార్యులు తరుణ్‌కుమార్, వేద పండితులు నారాయణ దాసరి, గోపాలచార్యులు, శబరి, రమేష్, ధన్వంతరి, ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.









జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |

## సరస్వతిదేవి యొక్క అనుగ్రహం పొందిన జనమాల గురు సాత్విక

### – మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో జయరాం రావు వీధి శ్రీసరస్వతి బాయ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని జనమాల గురు సాత్విక ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించారు సందర్భంగా మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చిన్నారిని సత్కరించి సరస్వతి దేవి చిత్రపటాన్ని బహుకరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం శ్రీసరస్వతి బాయ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి జనమాల గురు సాత్విక ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష లో అర్హత సాధించడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ప్రతి విద్యార్థులు చదివితేనే వారి యొక్క భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమాల గురవయ్య, గోపి, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు సాధనమున్న రాయల్ , నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంటా ఉదయ్ కుమార్, ఆశ కిరణ్,ముని చందు, చారుశీల, కళ్యాణ్, సుధీర్, విజయ్ కుమార్ రెడ్డి, ముని కుమార్, లోక, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో రక్తదానం చేసిన తెలుగు తమ్ముళ్లు..



**తిరుపతి,మేజర్ న్యూస్:** కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు లో స్వర్గీయ నందమూరి తారకరామారావు 104వ జయంతిని పురస్కరించుకొని తిరుపతికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రక్తదానం చేశారు. అంతకుముందు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పీ. భువన్ కుమార్ రెడ్డి, టౌన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ఆనంద్ బాబు యాదవ్, రామారావు లు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి ని పురస్కరించుకొని తిరుపతికి చెందిన టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నేత బిజె కృష్ణ యాదవ్ తో పాటు మరికొందరు తిరుపతికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్, భువన్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని, తిరుపతి నియోజకవర్గంలో ఆయనకు విడదీరాని బంధం ఉందని చెప్పారు. తెలుగుజాతి కీర్తిని ప్రపంచ నలుమూలల వ్యాపింపజేసిన కీర్తి ఆయనకే దక్కుతుందన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం , రాజకీయంగా అన్ని వర్గాల ప్రజలు ఎదగాలని ఆకాంక్షించిన మహనీయుడు అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం రాష్ట్ర అభివృద్ధికి పునాది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు తిరుపతికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెమోరియల్ ట్రస్ట్ రక్తనిధి కేంద్రంలో నీలకంఠ చౌదరి రక్తదానం



**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** వైఎస్ ఆర్ కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు లో భాగంగా ఎన్ టి ఆర్ మెమోరియల్ ట్రస్ట్ రక్తనిధి కేంద్రానికి రక్తదానం చేస్తున్న రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీలకంఠ చౌదరి.ఈ కార్యక్రమంలో తిరుపతి రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ వర్కింగ్ చేర్మెన్, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి చినబాబు, పాలడుగు సురేష్ బాబు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలకు రుతుక్రమం పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మహిళలకు ఋతుక్రమం పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, డాక్టర్ వినయ్ లు తెలిపారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఋతుక్రమ దినోత్సవం నిర్వహించారు. ఋతుక్రమం పరిశుభ్రత దినోత్సవం కార్యక్రమం గురించి యుక్త వయసు బాలికలకు, వారి తల్లులకు మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరీ అవగాహన కల్పించారు. బాలికల్లో ఋతుచక్రం మొదలవడం, దానిని సమర్థవంతం గా నిర్వ హించడం, పీరియడ్స్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గుడ్డముక్కలు వాడకుండా శాని టరీ నాప్కిన్స్ ఉపయోగించుకోవడం పై అవగాహన కల్పించారు. వాడిన నాప్కిన్స్ పేపర్లో చుట్టి డస్ట్ బిన్స్ లో పడవేయాలని, రోజుకు రెండు సార్లు స్నానం చేయాలని సూచించారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. తేలికపాటి ఎక్సర్సైజ్ లు చేయాలని, నాప్కిన్స్ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితం గా అందజేస్తారు. ఈ సమయంలో సరైన శుభ్రతలు పాటించకపోవడం వల్ల గర్భాశయ అంటు సోకుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పంకజ, ఎం ఎల్ హెచ్ పీ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగు జాతి ముద్దుబిడ్డ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మాజీ కౌన్సిలర్, టీడీపీ యువనేత, మీడియా కోఆర్డినేటర్ నాగమల్లి దుర్గాప్రసాద్ అన్నారు. పట్టణంలోని భేరివారి మండపం వద్ద బుధవారం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఢిల్లీ పాలకులు తెలుగువారి ఆత్మగౌరవంపై దెబ్బకొట్టడ్తం చలించిన ఆయన సినీరంగాన్ని వదలి పేదల సంక్షేమం కోసం పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారంలోకి వచ్చారన్నారు. ఢిల్లీ పాలకులను ఢీకొట్టి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పెంచారన్నారు. కిలో రూ.2కే బియ్యం, మహిళలకు ఆస్తి హక్కుల సమాన వాట , మండల వ్యవస్థ రద్దు చేసి ప్రజల వద్దకే పాలన, పటేల్ పట్వారి వ్యవస్థ వంటి అనేక సంచలానాత్మక నిర్ణయాలు తీసుకుని ప్రజల గుండెల్లో నిలచిపోయారన్నారు. ఇక రాష్ట్రాభివృద్ధికోసం సీఎం చంద్రబాబునాయుడు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దశరధాచారి, పేట బాలాజీ రెడ్డి,వజ్రం కిషోర్, కిట్టు, వినయ్, తదితరులుపాల్గొన్నారు.

### బడుగుల ఆత్మబంధువు యన్టీఆర్

స్వర్గీయ నందమూరి తారక రామారావు జీవిత ప్రయాణం ఒక సామాన్య వ్యక్తిగా ప్రారంభమై, ఒక మహాశక్తిగా మారి, సినీ నటుడిగా ఉన్నప్పుడు ప్రజలు కష్టాల్లో ఉంటే జోలె పట్టి ప్రజా నాయకుడిగా పేద ప్రజలు ఆకలి తీర్చి సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేసిన యన్టీఆర్ బడుగుల ఆత్మబంధువు అని తెలుగుదేశం పార్టీ అని ఆపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ గుర్తు చేశారు. యన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తూ బుధవారం స్థానిక బేరివారి మండపం కూడలిలో ఆయన చిత్రపటాన్ని ఉంచి పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, గిరిజన సలహా మండలి సభ్యుడు యం.సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్ నాయుడు, పొన్నారావు, గాలి మురళి నాయుడు, లక్కమనేని మధుబాబు, డా.యం.ఉమేష్ రావు, మునిరాజా యాదవ్, షేక్ ఖాదర్ భాషా, డి.వి.నారాయణ, వజ్రం కిషోర్, దుర్గాప్రసాద్, వెంకటరమణ, షేక్ మహబూబ్ భాషా, కోట చంద్రశేఖర్, భాస్కర్, బాలాజీ, వినయ్, మురళీకృష్ణ, రాజు, భాస్కర్, మణి, మురళి రెడ్డి, కృష్ణమూర్తి, ప్రభాకర్, కిరణ్, వినోద్, వంశీ, వెంకటస్వామి, సుల్తాన్, చాంద్ భాషా, బాలు, భార్గవ్, రవి, నాగరాజు, రమణ, జయచంద్ర, ముని కుమార్, వేణు, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## హిందూ మతానికి ప్రమాదం బిజెపి వల్లనే వస్తుంది...

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** దేశంలో జరుగుతున్న అనేక పరిణామాలకు ప్రధానంగా బీజేపీ తోనే హిందూ మతానికి ప్రమాదం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాధ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బుధవారం సూళ్లూరుపేట నియోజక వర్గ కౌన్సిల్ సమావేశం చెంచమ్మ ఆధ్వర్యంలో మహాదేవ నగర్‌లో ఉన్న సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మీ హరినాధ రెడ్డి మాట్లాడుతూ మన మహాసభలు కాలంలో ఉన్నాము. అందులో భాగం




గానే సెప్టెంబర్ లో సిపిఐ జాతీయ మహాసభలు ఆగస్టు 23, 24, 25,తేదీలలో ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేప థ్యంలో జిల్లా పట్టణ శాఖ మహాసభలను ఘనంగా నిర్వహించడానికి నియోజకవర్గ బాధ్యులందరూ బాధ్యతతో పనిచేసి జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పట్టణ ప్రాంత పేదలకు రెండు సెంట్లు గ్రామీణ ప్రాంత పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలాలు, పెన్షన్లు రేషన్ కార్డులు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇస్తామన్న హామీలన్నింటినీ నెరవేర్చడానికి అన్ని మండల కార్యాలయం వద్ద ధర్నాలు జరుగుతున్నాయని ధర్నా కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య నియోజకవర్గ కార్యదర్శి సిపిఐ సుధాకర్ రెడ్డి నియోజకవర్గ నాయకులు పార్థసారథి నాగేంద్ర ఆనందు శ్రీనివాసులు చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన పట్టించుకోని విద్యుత్ అధికారులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం కలవగుంట పంచాయతీ కోట హరిజనవాడలో 30 సంవత్సరాలుగా ఉన్న కరెంట్ ఫోల్ ను అక్కడ ఉన్న స్థానికులు మించల మధు, మించల ఢిల్లీ, మించల మనీ, పారి నరసింహులు, పారి చంద్ర, పారి పెంచలయ్య, కలిసి ఈ నెల 22తేదీ మధ్యాహ్నం 3 గంటల సమయంలో విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుతును ఆఫ్ చేసి ఏ ఒక్క కరెంటు అధికారులు ప్రమేయం లేకుండా దౌర్జన్యంగా అక్కడ ఉన్న కరెంట్ పోల్‌ను సమితితోను, గొడ్డలితో, పగలకొట్టి కూలదోసి, ట్రాక్టర్ పెట్టి పెద్ద పెద్ద మోకలతో కరెంట్ ఫోల్‌ను నేల మట్టం చేశారు. అక్కడ ఉన్న గ్రామస్తులు అయ్యా ఇది దేవుడు గుడికి వచ్చే విద్యుత్తు లైను దీనిని ఎందుకు ఈ విధంగా చేస్తున్నారని ప్రశ్నించగా కత్తులతో గొడ్డెలతో వాళ్ళని బెదిరించడం జరిగింది. ఇదే విషయమై కరెంటు శ్రీకాళహస్తి మండలం కరెంటు ఏడిఈ, ఏఈకి, లైన్మెన్ కు తెలియజేయగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఒక గవర్నమెంట్ సంబంధించిన ఆస్తిని ధ్వంసం చేస్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న కరెంటు అధికారులు యొక్క ప్రవర్తన అర్థం కావడం లేదు. కావున ఈ విషయం మీడియా ప్రతి ఒక్క కరెంటు అధికారికి తెలియజేయవలసిన బాధ్యత ఉందని తెలుపుకుంటూ ఆ గుడికి వెంటనే కరెంట్ ఇవ్వాల్సి ఇప్పించవలసిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఇకపోతే పైన తెలిపిన వ్యక్తుల పైన గతంలో కూడా ఎన్నో ఎర్రచందనం కేసులు కూడా ఉన్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. కావున పోలీసు వారు కూడా దీని మీద స్పందించి ఆ గ్రామంలో శాంతి నెలకొల్పుటకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిపాలన భవనంలోని ఎంపీడీవో కార్యాలయంలో దివంగత నేత ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ఎంపీడీవో లీలా మాధవి ఆధ్వర్యంలో కార్యాలయం నందు ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దివంగత ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీల మాధవి, ఆర్ డబ్ల్యు సి ఐ చందన, ఏవో షబీర్, ధనమ్మ మండల కార్యాలయ సిబ్బంది మరియు పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ని కలిసిన భవన నిర్మాణ అధ్యక్షులు



వరదయ్యపాలెం మేజర్‌న్యూస్: మండలంలో కొత్తగా వచ్చిన తహసీల్దార్ సుధీర్ రెడ్డిని భవన నిర్మాణ అధ్యక్షులు కోటేశ్వరరావు సాలువతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండలం లో పంచాయతీ పరిధిలో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు సమస్యలు పరిష్కరించాలని భవన కార్మికులకు ఉపాధి ఏర్పాటుచేయాలని భవన నిర్మాణ కార్యాలయ లకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని రెవెన్యూ పరమైన భూ సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది.

## మాజీ మంత్రిని కలిసిన వైకాపా నేత వెంకటరెడ్డి

**ఓజిలి, మేజర్ న్యూస్:** రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ సముచితస్థానం కల్పిస్తుందని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో ఓజిలి మండలం భట్లకనుపూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడ్ల వెంకటరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. అధైర్య పడవద్దు మీ వెంట నేనున్నానంటూ మాజీ మంత్రి భరోసా ఇచ్చినట్లు వెంకట రెడ్డి తెలిపారు.



## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పుత్తూరు చెందిన ఇందిరా 5వ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త వెంకట్రామయ్య జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ వారి జ్ఞాపకార్థం కోసం రాస్ వృద్ధాశ్రమ నందు అన్నదానం పండ్లు, స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు జయచంద్ర, బి.వి .రమణ., మునుస్వామి, సూపర్వైజర్ ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి మండల కమిటీలో వరదయ్యపాలెం మేజర్ పంచాయతీ పార్టీ శ్రేణులకు చోటు

**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** వైయస్సార్ సిపి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో తమ వంతు కృషి చేస్తామని వెల్లడి బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:ఇటీవల అధికారికంగా వెల్లడైన వైఎస్ఆర్సిపి వరదయ్యపాలెం మండల కమిటీలో మండలంకు చెందిన పలువురు పార్టీ శ్రేణులకు చోటులభించింది ఆమేరకువరదయ్యపాల్యం కు చెందిన రవి వెంకటేష్ సీఎల్ ఎన్ పల్లి కి చెందిన రిపు వర్ధన్ కాంభాకం కు చెందిన అశోక్ లను పార్టీ మండల కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లగా నియమిస్తు కేంద్ర పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి.దీనిపై స్పందించిన రాష్ట్ర వైఎస్ఆర్సిపి చేనేత కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి బొప్పన తిలక్ బాబు ఎగ్జిక్యూటివ్ నెంబర్లు గా నియమితులైన వారిని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసి వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని రెండవసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు మనమందరం సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని సూచించారు. అనంతరం పదవులు పొందిన పార్టీ నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధాంతాలను పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటామని వారు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ పదవులు తమకు చోటు కల్పించిన నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు నాయుడు దయాకర్ రెడ్డి కి రాష్ట్ర వైకాపా చేనేత కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి బొప్పన తిలక్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా విశ్వవిఖ్యాత జయంతి వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తెలుగువారి ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఎస్వీ వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంతో ఘనంగా బుధవారం నిర్వహించి చిత్ర పటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. తిరుపతి ఎమ్మెల్యేగా ఎన్టీఆర్‌ను ఎన్నుకోవడం ప్రజలందరికీ ఎంతో సంతోషదాయకంగా ఆయన సేవలను అందించారు. తిరుపతిలోని మొట్టమొదటిసారిగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని నిర్మించి మహిళలకు విద్యాభ్యాసం, ఉన్నత విద్య ను అందించారు. పేద రోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని ఒక మంచి ఉద్దేశంతో స్విమ్స్ ఆసుపత్రిని నిర్మించడం, పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముందడుగు వేశారు. తిరుమలకు విచ్చేసే భక్తులకు, ఉచిత దర్శనాలు, ఉచిత భోజన సౌకర్యాలు, ఉచిత విడిది ఇలాంటి ఎన్నో సౌకర్యాలు కల్పించారు అని వక్తలు కొనియాడారు. 1977 నవంబర్ 19న దివిసీమలో ఉప్పెన వచ్చి వేలాది మంది ప్రజలు మరణించిన ఘటన చూసి చలించిపోయి, యావత్తూ సినీపరిశ్రమను దివిసీమ కు తీసుకువెళ్ళి మహనీయుడు ఎన్టీర్‌లు జోలుపట్టి అక్కడ ప్రజల ఆకలిని తీర్చి, మేమున్నామంటూ భరోసా ఇచ్చి... నటనతోపాటు సేవాకార్యక్రమాలలో తనకుతానే చాటి అని చెప్పిన గొప్ప మనస్సున్న మారాజు ఎన్టీఆర్ తరువాత తెలుగు వారి ఆత్మగౌరవం కోసం రాజకీయ అరంగేట్రం చేసి తొమ్మిది నెలలో పార్టీ పెట్టి అఖండమైన మెజారిటీతో తెలుగువారం అందరూ ఒకటే అని చాటి చెప్పి మహనీయుడు ఎన్టీఆర్ ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల వైద్యులు,వైద్య సిబ్బంది, ఆయన ఘనతను గురించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్, డాక్టర్ జయచంద్ర నాయుడు, ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఏఎస్ కిరీటి, డాక్టర్ ఎస్. సునీత, డాక్టర్ ఎన్. మాధవి లత, డాక్టర్ ఎస్. సుబ్బారావు, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ ఏటుకూరి గిరిబాబు, కేసీ సుబ్రహ్మణ్యం, బాలరాజు నాయుడు, ఏపీ ఎన్జీవో అధ్యక్షులు తిరుపతి ఎస్ సురేష్ బాబు, బాలాజీ, ఎం శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ, తిరుపతి ఎస్ వి వైద్య కళాశాల నాయకులు గోవింద్, గోవర్ధన్, మురళి, ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్ఓ.వీర కిరణ్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.




## పోలవరం రోడ్డు
# పట్టించుకోనేది ఎవరు

**- పత్రికల్లో వార్తలు వచ్చిన పట్టించుకోని అధికారులు**
**- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**పూతలపట్టు మేజర్ న్యూస్:** పూతలపట్టు మండల కేంద్రం నుండి పోలవరం మీదుగా పెనుమూరు రోడ్డు మరమ్మత్తులు నోచుకోవడం చేత వాహన శోధకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఈ రోడ్డు మరమ్మత్తులు చేయాలని పత్రికలో వార్తలు వెలువడినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని వాహన సోధకులు వాపోతున్నారు. పూతలపట్టు నుండి పోలవరం మీదుగా పెనుమూరు వెళ్లే రోడ్డు గతంలో కురిసిన వర్షాలకు కంకర లేచి గుంతల మయమైంది ఈ రోడ్డుపై వాహనాలు తిరగాలంటే మరమ్మత్తులు నోచుకుంటున్నాయి దీనితో వాహన శోధకులు వాహనాలు మరమ్మత్తులు కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన జిల్లా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని వాహన శోధకులు, స్థానికులు కోరుతున్నారు.



# మహిళలకు టైలరింగ్ పై శిక్షణ

**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని వె లుగు కార్యాలయము నందు బీసీ కార్పొరేషన్ వారి సహకారంతో బుధవారం ఉదయం 9:30 గంటల నుండి 1 గంట వరకు మహిళలకు టైలరింగ్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రైనర్ శ్రీలత, ఓపి భారతి, తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.... బుధవారం ఉదయం 70 మంది హాజరకు గాను 60 మంది మహిళలు హాజరైనారు. ఇందులో 10 మంది హాజరు కావడం లేదు. వచ్చిన మహిళలకు టైలరింగ్ పై అవగాహన వారు కల్పిస్తున్నారు. అదేవిధంగా కొత్తగా వస్తున్న మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కొత్తగా వచ్చే మహిళలు సూది, దారం, కొత్త క్లాత్ తీసుకురావాలని వారు తెలిపారు. టైలరింగ్ శిక్షణకు వచ్చే మహిళలు 70 శాతం హాజరు కావాలని తెలిపారు. వచ్చే మహిళలకు ఐరిష్ తీసుకోబడుతుందని తెలిపారు.



## హాకింగ్స్‌లో ఆత్మీయ సమ్మేళనం

**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం పట్టణంలోని హాకింగ్స్ పాఠశాల నందు కమిటీ అధ్యక్షులు హఫీజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బందితోపాటు ముస్లిం కుల పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం కుల పెద్దలు శాంతిని కోరుకుంటూ దువ్వ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం పరిధిలో ముస్లిం కులస్తులు కలిసికట్టుగా ఉండాలని, ఎవరికి ఎలాంటి కష్టం ఏర్పడ్డ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఏకమై పోరాడు తామని పిలుపునిచ్చారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసురావు



**కుప్పం, మేజర్‌న్యూస్:** యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పలువురు యోగా శిక్షకులు తెలిపారు. యోగా వల్ల కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా, మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు సూచించారు. యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా మున్సిపాలిటీ లలో మరియు మండల స్థాయి లో మూడు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం కుప్పం పట్టణంలో శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. మునిసిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, వెలుగు, ఉపాధిహామీ, వైద్యారోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం నేత సుబ్బయ్య జన్మదినం వేడుకలు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ ఎం సుబ్బయ్య జన్మదినం వేడుకలు శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల. వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదినం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జల రిషితమ్మ సుబ్బయ్యకి జన్మదినం శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఆటో యూనియన్ నాయకులు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** కడప మహానాడు కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి శ్రీకాళ హస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శుభా కాంక్షలు తెలియ జేశారు.

# మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు సహకారాలు అందించాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ బ్యాంకు అధికారులను కోరారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లాలోని బ్యాంకు అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించి సంబంధిత బ్యాంకు అధికారులతో కలిసి కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పర్చువల్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు మంజూరు చేసిన రుణాలు రీషెడ్యూల్ చేయడంలో సహాయ సహకారాలు అందించాలని మ్యాంగో పల్ప్ ప్రాసెసింగ్ సంస్థల వారికి బ్యాంకు పరిధిలో స్థానికంగా వున్న మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు నుండి రుణాలను ఆదేశాలు మేరకు రీషెడ్యూల్ చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. రవికుమార్, ఇతర బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణనీయంగా పెరిగిన శ్రీకాళహస్తీశ్వర స్వామి హుండీ ఆదాయం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవారి ఆలయాలు. అనుబంధాలయాలు హుండీ లెక్కింపు



కార్యక్రమం బుధవారం దేవస్థానం ఆవరణంలో నిర్వహించారు. 29 రోజులు వచ్చిన శివయ్య ఆదాయం కోటి 43 లక్షలు 25 వేల అరవై నాలుగు రూపాయలు నగదు రూపంలో రాగా, బంగారు 73 గ్రాములు, వెండి 607 కేజీలు రావడం జరిగిందని. దీంతోపాటు వివిధ దేశాలకు చెందిన అమెరికా డాలర్స్ 21, మలేషియా 24, దుబాయ్ 12, యూఎస్ఏ 07, ఇతర దేశాలకు చెందిన 16 నోట్లు రావడం జరిగిందని మొత్తం 92 నోట్లు వచ్చినట్లు దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు కృష్ణారెడ్డి, హేమమాలిని, ఆలయ సిబ్బంది, అకౌంటెంట్ సిబ్బంది బ్యాంక్ అధికారులు ఉచిత సేవకులు పాల్గొన్నారు.

# శేషాచలం లోయల్లో జీవవైవిధ్య సంరక్షణకు ప్రతిబింబం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మన ప్రకృతిలో దేవుడు ఉన్నాడు.. శేషాచలం లోయల్లో జీవవైవిధ్య సంరక్షణకు ప్రతిబింబం వన మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం కపిలతీర్థం సమీపంలోని దివ్యారామం ఈకో పార్కులో "పుట్టినరోజున మీకు ఇష్టమైన మొక్కని నాటి, భూమి తల్లికి కానుక ఇవ్వండి" అనే సందేశంతో 5 లక్షల దేశీయ వృక్షాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అటవీ అధికారి పి. వివేక్, ప్రారంభించారు. 65వ పుట్టినరోజు జరుపుకున్న సీనియర్ జర్నలిస్ట్, ప్రకృతి ప్రేమికుడు పలవలి రామచంద్ర రెడ్డి కదంబం వంటి మొక్కలు నాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. పి.వివేక్ మాట్లాడుతూ, "దేశీయ వృక్షాలు పోషించాల్సిన అవసరం ఉంది. అవి శతాబ్దాలుగా ఇక్కడి మట్టిని, నీటిని, జీవాన్ని సంరక్షించాయి. స్థానికులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులు ముందుకొచ్చి మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. శేషాచలం బయోస్ఫియర్ రిజర్వు ప్రాంతం ఆధ్యాత్మికత, ప్రకృతి భూమి కల సమ్మేళనంగా నిలుస్తోంది. తిరుపతి అటవీ విభాగం, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో శేషాచల గిరిరాజ్యాలలో పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, పునరుద్ధరణ, పర్యావరణ అవగాహన పెంపొందించే చర్యలు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. ప్రకృతి పరిరక్షణకు సమగ్ర ప్రణాళిక స్థానిక వృక్షజాతుల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపబడుతోంది. టెర్మినాలియా బెల్లిరికా (తాని), అల్‌బిజియా అమారా (ఉసిరి), ప్టీరోకార్పస్ మార్సుపియం (రక్త చందన), సైజిజియం కుమిని (నేరేడు) వంటి వృక్షాలు అటవీ విస్తరణ కార్యక్రమాల్లో నాటబడుతున్నాయి. ఇవి శతాబ్దాలుగా ఈ ప్రాంత జీవవ్యవస్థలో భాగమైనందున, పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇక ఆక్రమణకారక విదేశీ మొక్కలైన ప్రోసోపిస్ జులిఫ్లోరా, లాంటానా కమారావంటివి స్థానిక జీవవైవిధ్యానికి ముప్పు కలిగిస్తున్న నేపథ్యంలో వాటిని నాశనం చేయడం, నియంత్రించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**నర్సరీలు, మొక్కల పంపిణీ కార్యక్రమాలు...** కపిలతీర్థం, శ్రీకాళహస్తి, చింతపల్లె వంటి ప్రాంతాల్లో నర్సరీలు నడుపుతూ, గ్రీన్ ఇండియా చాలెంజ్ వంటి పథకాల ద్వారా 2.5 లక్షలకుపైగా దేశీయ మొక్కలు పెంచి పంపిణీ చేస్తున్నారు. ఇందులో అరుదైన ఔషధ మొక్కలు, రెడ్ లిస్ట్‌లో ఉన్న జాతులు ప్రాధాన్యతగా ఉన్నాయి.



**ఆధ్యాత్మికతతో కూడిన పర్యావరణ సందేశం**

శేషాచలం పర్వతాలు తిరుమల పవిత్రతను ప్రతి బింబిస్తాయి. ప్రతి చెట్టు, ప్రవాహం, పక్షి, జంతువులో దేవతాత్మకతను చూచే తత్త్వంతో, "మన ప్రకృతిలో దేవుడు ఉన్నాడు" అనే ఆధ్యాత్మిక సందేశాన్ని అటవీ శాఖ ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఉపయోగిస్తోంది. ప్రకృతిని రక్షించడాన్ని ఒక విధమైన పూజగా భావించే ఉద్యమానికి ఇది మార్గదర్శిగా నిలుస్తోందన్నారు.